క్లుప్తంగా

జిల్లా అంతటా చిరుజల్లులు

సిరిసిల్ల: జిల్లా అంతటా బుధవారం చిరుజల్లులు కురిశాయి. గంభీరావుపేటలో అత్యధికంగా 6.3 మిల్లీ మీటర్ల వర్షం పడగా రుద్రంగిలో 1.0, చందుర్తిలో 2.6, వేములవాడ రూరల్‌లో 0.9, బోయినపల్లిలో 1.1, వేములవాడలో 3.9, సిరిసిల్లలో 0.4, కోనరావుపేటలో 1.4, వీర్నపల్లిలో 4.5, ఎల్లారెడ్డిపేటలో 2.3, ముస్తాబాద్‌లో 1.3, తంగళ్లపల్లిలో 0.9, ఇల్లంతకుంటలో 1.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, అర్హులైన వారు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎంపిక శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, చేతి కర్రలు, చంక కర్రలు, వీల్‌చైర్లు, మూడు చక్రాల సైకిళ్లు, రోలెటర్స్, వినికిడి యంత్రాలు, స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగులకు సంబంధించి సుమారు 9వేల మందికి పింఛన్లు వస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8న సిరిసిల్లలో కంటిచూపు, 21న వినికిడి, 23న ఆర్థో, 28న మానసిక వికలాంగులకు సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో నమోదైన 16వేల మంది దివ్యాంగులకు అన్ని ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తహసీల్దార్లు మహేశ్ కుమార్, సుజాత, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ బుధవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టిక, పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీదేవి, హమీద్ తదితరులున్నారు.

సమ్మె నోటీస్ అందజేత



రుద్రంగి: రాష్ట్ర కార్మిక సంఘం పిలుపుమేరకు బుధవారం రుద్రంగి గ్రామ పంచాయితీ కార్మికులు ప్రత్యేకాధికారి నట్రాజ్, కార్యదర్శి రాందాస్‌కు ఒక రోజు సమ్మె నోటీస్ అందజేశారు. గ్రామ పంచాయితీ కార్మికులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

వేములవాడరూరల్: ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పీఆర్టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ అన్నారు. పీఆర్‌టియూ టీఎస్ ఆధ్వర్యంలో మెంబర్షిప్ కంపెనీలో భాగంగా పలు పాఠశాలలను వారు బుధవారం సందర్శించారు. జెడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ వేములవాడ, ఎంపీపీఎస్ వేములవాడ, శాత్రాజుపల్లి, వట్టెంల, ఫాజుల్‌నగర్, చెక్కపల్లి, అచ్చన్నపల్లి, మర్రిపల్లి కేజీబీవీలలో మెంబర్షిప్ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యాదగిరి, మానువాడ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, రాష్ట్ర బాధ్యులు సూర్య నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కిషోర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహేశ్, మండల బాధ్యులు రమేశ్, పాల్గొన్నారు.

బహుమతి ప్రదానం



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఆది శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: చేనేత దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన 'చేనేత వస్త్రాల ప్రాముఖ్యత నేతన్నల పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో నారాయణపూర్ హైస్కూల్ విద్యార్థిని బి.వర్ష ద్వితీయస్థానంలో నిలిచింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ విద్యార్థినికి బహుమతి అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు ఎల్.రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన ఏర్పుల దేవయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తనతో 1992–93 సంవత్సరంలో పదో తరగతి చదివిన తోటి స్నేహితులు విరాళాలు పోగుచేసి రూ.30 వేల ఆర్థికసాయంగా అందించారు. ఇక్కడ నేవూరి సురేందర్ రెడ్డి, చెన్ని బాబు, దరిపెల్లి రమేశ్, గాండ్ల ఆంజనేయులు, వడ్నాల భాస్కర్, అమరేందర్ రెడ్డి, మిర్యాల్‌కర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



దేవునితండాలో మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

చందుర్తి: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఏ సంఘటన జరిగినా వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పేర్కొన్నారు. చందుర్తి మండలం దేవునితండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను బుధవారం తెల్లవారుజామున నిర్వహించారు. ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు సత్సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. తప్పు చేసి తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు. సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని కోరారు. మత్తుపదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనుమానితులు సంచరిస్తుంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సరైన కాగితాలు లేని 31 ద్విచక్రవాహనాలను, గుడుంబా తయారు చేసే పరికరాలను, టేకుకలపను స్వాధీనం చేసుకున్నారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి ఎస్సైలు శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, సిరిసిల్ల అశోక్, డిస్ట్రిక్ గార్డు పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్: సహస్ర కుంకుమార్చనలో మహిళలు



ఎల్లారెడ్డిపేట: మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో ఆండాళ్ తిరునక్షత్రం

సిరిసిల్లటౌన్: అండాళమ్మ తిరునక్షత్రం సందర్భంగా సిరిసిల్లలోని శ్రీశాల వెంకన్న క్షేత్రంలో ఆండాళమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో మారుతిరావు, ఏఈవో పీచరి రవీందర్, అర్చకులు కృష్ణమాచారి, సందుగు వేణుగోపాలాచారి తదితరులు పాల్గొన్నారు. అష్టలక్ష్మి ఆలయంలో చండీమాతకు కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చనలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయ నిర్మాణ చైర్మన్ రాచ విద్యాసాగర్, గడ్డం భగవాన్, చేపూరి నాగరాజు, అన్నల్‌దాస్ అనీల్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేష్‌గౌడ్, కార్యదర్శులు అల్లం శ్రీకాంత్, సంతోష్‌గౌడ్, ప్రధాన సలహాదారు బండారి బాల్‌రెడ్డి, భక్తులు ఉదయమ్మ, సుమతి, విజయ, వినోద, లావణ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణలు



సంతకాలు ఫోర్జరీ చేసిన పత్రాలు చూపుతున్న ధర్మేందర్

ముస్తాబాద్: నమ్ముకున్న సిద్ధాంతం, ప్రజలకు సేవా చేయాలనే ఆశయంతో పనిచేస్తున్న తనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ పేర్కొన్నారు. పోతుగల్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ కంపెనీలో వినియోగదారుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇప్పించేందుకు తాను కృషి చేశానని పేర్కొన్నారు. డీఎస్‌వోకు తన పేరుతో సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇచ్చిన లెటర్‌తో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తనపై అవినీతి ఆరోపణలు చేసిన కోల కృష్ణ, మహేశ్‌లపై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. జంగ రాజు, పాక బాలయ్య, మల్లయ్య, బాలరాజు, శ్రీనివాస్, వెంకట్రాజం, నర్సయ్య, నర్సింలు, మల్లేశం, నాంపెల్లి, కుమార్, కొంరయ్య, ఎల్లయ్య, చంద్రం, రాజయ్య, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సౌదీలో ఉన్న సిరిసిల్ల వాసిని రప్పిస్తాం

సౌదీఅరేబియాలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఇమ్రాన్‌ను స్వగ్రామానికి రప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ బుధవారం తెలిపారు. సౌదీలో ఉన్న సిరిసిల్లవాసి ఇమ్రాన్ సెల్ఫీ వీడియోతో తన బాధలను తెలియజేశారని, దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



తంగళ్లపల్లి : అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి: విద్యార్థులు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ బాలికలు గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రకటనలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు తెలపాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి కస్తూర్బా బాలికల హైస్కూల్ లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై లక్‌పత్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ రాజశేఖర్, శ్రీనివాస్, హోమ్ గార్డ్ మల్లేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రంగి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. మండలకేంద్రంలోని కేరళ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఓటీపీ, ఏటీఎం, కేవైసీ మోసాలపై విద్యార్థులకు వివరించారు. అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.

సేవలకు సత్కారం



వేములవాడ : గత 17 ఏళ్లుగా రాజన్న ఆలయంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన ఇద్దరు ఏఈవోలు, ఏడుగురు పర్యవేక్షకులు, ఎనిమిది మంది సీనియర్ అసిస్టెంట్లు, పదిమంది జూనియర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ డీఈలు మొత్తం 27 మందికి రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు బదిలీ అయిన సందర్భంగా వారుచేసిన సేవలకు గుర్తింపుగా ఆలయ ఈవో కొప్పుల వినోద్‌రెడ్డి బుధవారం స్వామి సన్నిధిలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



తంగళ్లపల్లి : సన్మానిస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: చేనేత దినోత్సవం వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గణేశ్‌నగర్‌లోని జగదాంబ చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులను మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ సన్మానించారు. నాయకులు గాజుల సదానందం, గుండెల్లి వేణు, చొప్పదండి శ్రీనివాస్, ఆంకారపు రాజు, మోర రవి, నరహరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: చేనేత దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంతో పాటు పద్మనగర్‌లో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి, పద్మనగర్ గ్రామాల చేనేత నాయకులు, ప్రముఖులు, కార్మికులు, పద్మశాలీ కుల బాంధవులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: చేనేత రంగాన్ని కాపాడుకోవాలని ఎస్సై గణేశ్ అన్నారు. ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మార్కండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు చేనేత కళారంగంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు తడుక బాలకిషన్, బిట్ల దేవానందం, అక్కల భూమయ్య, హెచ్‌ఎంలు రవీందర్, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవాన్ని డిజైన్ అండ్ టెక్నాలజీ విభాగం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు చేనేత హస్తకళ ప్రదర్శన, ఫ్యాషన్ షో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, రామలింగేశ్వరశర్మ, వైస్ ప్రిన్సిపల్ లావణ్య, డిజైన్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఫౌజియా భాను, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండలంలోని లింగన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల భూమయ్య, అల్లెపు రమేశ్ బుధవారం హుస్నాబాద్‌లో కలిశారు. మండలానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

బాధ్యతలు స్వీకరణ

కోనరావుపేట: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఎల్సాని ప్రవీణ్‌కుమార్ బుధవారం విధుల్లో చేరారు. ఇదివరకు ఇక్కడ పనిచేస్తున్న జయంత్‌ను తంగళ్లపల్లి మండలానికి బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. వీర్నపల్లిలో పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయానికి బదిలీచేయగా విధుల్లో చేరారు.

ఆటో డ్రైవర్‌పై కేసు

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామ శివారులో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వల్లంపట్లకు చెందిన ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తించి ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు. ఆటోలో విద్యార్థులను తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ఆటో డ్రైవర్లు లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

పత్తిపంట ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని కొండాపూర్ శివారులో గ్రామానికి చెందిన తౌట చిన్నయ్య అనే రైతుకు చెందిన పత్తిపంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఏపుగా పెరిగిన చెట్లను కొడవలితో కోసి అక్కడే పడేశారని బాధిత రైతు పేర్కొన్నాడు.

ఫొటోగ్రఫీపై శిక్షణ

ఎల్లారెడ్డిపేట: వీర్నపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఫొటోగ్రఫీపై అవగాహన కల్పించారు. మండలంలోని రాచర్లగొల్లపల్లి పల్లవి ఫొటో స్టూడియోలో ఫొటోగ్రఫీలో మెలకువలు, కెమెరాలలో రకాలు తదితర అంశాలపై ఫొటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఫొటోగ్రాఫర్లు ఫక్రుద్దీన్, నరసింహాచారి, టీచర్ నరేశ్‌కుమార్, పీడీ ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

జీపీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి

బోయినపల్లి: మండలంలోని సుమారు 11 గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ కోరారు. గత ప్రభుత్వం హయాంలో బోయినపల్లి, జగ్గారావుపల్లి, మర్లపేట, వెంకట్రావుపల్లి, రత్నంపేట, కొత్తపేట తదితర గ్రామాల్లో జీపీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారన్నారు. గొండ కిషన్, కుంభం రాజయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

గంభీరావుపేట: షాద్‌నగర్‌లో దళిత మహిళ సునీతపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డిని సర్వీస్ నుంచి తొలగించాలని, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

వేములవాడఅర్బన్: ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేశ్ అన్నారు. వేములవాడ తహసీల్దార్ మహేశ్ కుమార్‌కు బుధవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాలు మాల, మాదిగ కార్పొరేషన్ ద్వారా రూ.750 కోట్లు కేటాయించాలన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల రుణాలను మంజూరు చేయాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, వివేక్ రెడ్డి, మనోజ్ తదితరులున్నారు.

ముస్తాబాద్: ఎస్సీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు ముస్తాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు మేర్గు అంజాగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు మీస స్వామి, నాయకులు క్రాంతి, నరేశ్, మల్లారపు సంతోష్‌రెడ్డి, మీస సంజీవ్, చిగురు వెంకన్న, శ్రీనివాస్‌రావు, సత్యంరెడ్డి, బాల్‌రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సిలివేరి ప్రశాంత్, బీజేపీ నాయకులు కాశీచరణ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

బోయినపల్లి/కోనరావుపేట/గంభీరావుపేట: బోయినపల్లి మండలంలోని కోరెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గంభీరావుపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రం, కోనరావుపేట మండలంలోని కొలనూర్, వట్టిమల్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలే మేలని గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ టీచర్లు వివరించారు.



వేములవాడ: వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం సమీపంలో మ్యాన్‌హోల్‌పై పైకప్పు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి సమయంలో కనిపించక పాదచారులు అందులో పడిపోయే ప్రమాదం ఉంది. ప్రమాదం జరగకముందే వెంటనే పైకప్పు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. - వేములవాడ

- శాంతన్‌కుమార్, వేములవాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346626

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎంవీఐ

సిరిసిల్ల అర్బన్: వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సిరిసిల్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్ అన్నారు. పట్టణంలోని సాయిబాబా కమాన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశామన్నారు. పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే చెల్లించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 7 గంటల వరకు వసతి గదుల సమాచారం..

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	17	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	52	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	51	448
పార్వతీపురం స్పెషల్	31	672
పార్వతీపురం సాధారణ	38	336

- వేములవాడ

'కేకే'ను విమర్శిస్తే సహించం



గంభీరావుపేట : మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కేకేపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, అజ్మీర భాస్కర్, ఎడబోయిన ప్రభాకర్, గంగి స్వామి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు లింగంగౌడ్, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు నాయక్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, మిర్యాల్‌కార్ శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల పేరుతో తోట ఆగయ్య అవినీతికి పాల్పడ్డారని, కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించలేదన్నారు. పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కేకే సేన అధ్యక్షుడు ఆరుట్ల మహేశ్ రెడ్డి, రంజానీ నరేశ్, సత్తయ్య తదితరులున్నారు.

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌జే టోని అన్నారు. కేకే.మహేందర్ రెడ్డి చేయూత ఇవ్వకపోతే ఆగయ్యకు రాజకీయ భవిష్యత్ లేదన్నారు. కేకే.మహేందర్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నర్సింగం గౌడ్, లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, రాము, మునిగెల రాజు, గడ్డం మధుకర్(ఛోటు), పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



వేములవాడ రూరల్: బొల్లారంలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది

చందుర్తి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు కోరారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలన్నారు. ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై బాపు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి : మండలంలోని ఎర్రగడ్డ తండా, రంగంపేట గ్రామాల్లో ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి పర్యటించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఆర్‌ఐ ప్రవీణ్, సెక్రేటరీ పురుషోత్తం, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్, క్వార్టర్ల చుట్టూ పిచ్చిమొక్కలు తొలగించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, రమాదేవి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని బొల్లారం అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్రం చుట్టూ పిచ్చిమొక్కల్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యదర్శి సంధ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, బాలసాని దశరథం, లింగంపెల్లి తిరుపతి, బాబు, హరీశ్, దేవయ్య, రణధీర్, సుజాత, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

వీర్నపల్లి: గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రముఖ భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. సీఆర్పీ శ్రీలత, ఉపాధ్యాయులు ఉమారాణి, ప్రేమ్ సాగర్, బలరాం, మంజుల, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.